RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 322 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం 2 ఆగష్టు 2024

# రాయలసీమలో కరువు లేకుండా చేయడమే నా లక్ష్యం.!



- ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తాం.
- వ్యవసాయ ఆధారిత మరియు
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు.
- అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం
- రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం.
- శ్రీశైలం దివ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందేలా కృషి.
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఆంధ్ర ప్రగతి
శ్రీశైలం/నంద్యాల, ఆగస్టు 01:

మన నీరు మన సంపద దానిని కాపాడుకోవడం అందరి బాధ్యతని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.గురువారం శ్రీశైలంలో పర్యటించిన ముఖ్యమంత్రి సుండిపెంట గ్రామంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మనకు మంచి రోజులు వచ్చాయి. ఇప్పుడే శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను దర్శించుకుని, శ్రీశైలం ప్రాజెక్టులో పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతి ఇచ్చాను. గతంలో 20 సంవత్సరాల క్రితం జూలై నెలలో శ్రీశైలం నిండింది. ఇప్పుడు మరలా నిండుగా పరవళ్ళు తొక్కుతోంది. ప్రజలందరి ఆశీస్సులు, మల్లన్న స్వామి అనుగ్రహం లభించింది. రాయలసీమలో కరువు అనేది లేకుండా చేయడం మనందరి బాధ్యత. ఇది దివంగత ఎన్టీఆర్ కల. మొదటిసారిగా కృష్ణా మిగులు జలాలు వాడుకోవచ్చు అని చెప్పిన నాయకుడు ఎన్టీఆర్. ఆయన అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారు. తెలుగు గంగ ద్వారా రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతనే చెన్నైకి నీరు ఇస్తామని చెప్పి దాన్ని సాధ్యం చేసిన మహనీయుడు. ఎన్టీఆర్ హంద్రీనీవా, ఎస్సార్ బీసీ, గాలేరు నగరి రిజర్వాయర్లు ప్రారంభిస్తే వాటిని నేను పూర్తి చేశాను. ఐదేళ్లలో దాదాపు 69 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. వీటి కొరకు గత ప్రభుత్వంలో ఖర్చుపెట్టింది కేవలం 19 వేల కోట్లు మాత్రమే. మేము దాదాపు ప్రతి సంవత్సరం 13600 కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీ నీవా కొరకు ఐదేళ్లలో 5520 కోట్లు ఖర్చు చేశాం.

మిగతా 2లో



## దేవాదాయ శాఖలో శాంతి అవినీతి బాగోతాలు.!

4లో

## టార్గెట్ జగన్.!

వైయస్ షర్మిల వ్యూహం ఏమిటి.!

# ఎస్సీ, ఎస్టీల వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

## మందకృష్ణ భావోద్వేగం.!

- 6:1 మెజారిటీతో తీర్పు వెల్లడించిన సుప్రీం ధర్మాసనం
- ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమర్థనీయమన్న సుప్రీంకోర్టు.
- వర్గీకరణపై విచారణ జరిపిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం.
- వర్గీకరణను సమర్థించిన మెజారిటీ సభ్యులు.
- వర్గీకరణను వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది.
- ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాలుగా ఉన్నారు.
- విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ అవసరం.
- వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలి- సుప్రీం.

2లో





## జగన్ కు వైసీపీ ఎంపీల రాజీ 'నామాలు'.!

2లో

## సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును అంగీకరించడం లేదు.!

-మాజీ ఎంపీ హర్ష కుమార్.



4లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాయలసీమలో కరువు లేకుండా చేయడమే నాలక్ష్యం.!

*(మొదటి పేజి తరువాయి)*

గత ప్రభుత్వం కేవలం 515 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అలాగే మేము గాలేరు దగ్గరికి రూ.2050 కోట్లు ఖర్చు చేస్తే, వారు రూ.448కోట్లు ఖర్చు పెట్టారు. రాయలసీమకు మిగులు జలాలు అవసరం లేదని చెప్పారు. కానీ వాటి కొరకు మా పార్టీ పోరాటం చేసాం. మొన్నటి ఎన్నికలు ఒక సునామి. కొన్నిచోట్ల 95 వేల భారీ మెజారిటీ కూడా వచ్చింది. మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నిండుగా ఉంది. అలాగే నాగార్జునసాగర్ పులిచింతల కూడా నిండుగా ఉన్నాయి. సముద్రంలోకి వెళ్లే నీటిని అన్ని ప్రాజెక్టులకు పంపితే కరువు అనేది ఉండదు. నీటి విలువ ఎనలేనిది. దీనిని కాపాడుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. నీరు ఉంటే సాగు పెరుగుతుంది ఆహారం ఉత్పత్తి వస్తుంది నిండుగా ఉపాధి లభిస్తుంది. మీ అందరిలో ఒక బాధ్యత ఉండాలి. నీరు మన సంపద. నీరు ఉంటే సంపద సృష్టించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలి. పళ్ళతోటలు ఉద్యాన పంటలు బాగా పండించాలి. రాయలసీమను రతనాల సీమ చేస్తాం... ఇది సాధ్యం. రాయలసీమలో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. హైడ్రో, విండ్ పవర్ ప్రాజెక్టులు ఉన్నాయి. రాయలసీమలో పెద్ద ఎత్తున వ్యవసాయ ఆధార పరిశ్రమలు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావడానికి కృషి చేస్తున్నాం. ఇందుకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం. మనందరికీ మంచి గాలి, ఆహారం నీరు కావాలి. ప్రజలందరూ కూడా ఒక బాధ్యత తీసుకొని నీటిని సంరక్షణ చేయాలి. యువతలో నైపుణ్యాలు నేర్పించడానికి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేస్తాం. ఎస్సీలకు ఏ,బి,సి,డి కేటగిరైజేషన్ సబబని సుప్రీంకోర్టు ఆమోదించింది. సామాజిక న్యాయం అందరికీ కావాలి. జనాభా ప్రాతిపదికన ప్రతి కులం మతం, వర్గం వారికి న్యాయం చేస్తాం. ఎక్కడ పేదవారు ఉంటే అక్కడ ఈ ప్రభుత్వం ఉంటుంది. సమాజంలో బాగుపడ్డవారు గ్రామంలో పేదవారిని పైకి తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలి. ఆర్థికంగా బాగా ఉన్న 10మంది బిపిఎల్ కు చెందిన 25 మందిని వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు సంకల్పం తీసుకోవాలి. ఆ భగవంతుని ఆశీస్సులతో రూ. 33 వేల కోట్లు ఖర్చు పెట్టి పెన్షన్లు ఇస్తున్నాం. సంపదని సృష్టించి అది పేదవారికి పంచిపెట్టడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఐదు సంవత్సరాలు కరువు లేకుండా చేయాలి. డ్రిప్ ఇరిగేషన్ పెంచాలి. అన్ని రిజర్వాయర్లలో నీటిని పొదుపు చేసి వాటిని సద్వినియోగం చేసుకొని సంపద సృష్టించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. శ్రీశైలాన్ని దివ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందేలా సహకారం అందిస్తాం. ఇక్కడి స్థానిక సమస్యలు పరిష్కరిస్తాం. సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ హైవే బ్రిడ్జి తో పాటు రిజర్వాయర్ గా కూడా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రాయలసీమ ప్రాంతానికి దాదాపు రూ.4 వేల కోట్లు కేటాయించారు. రాయలసీమ ప్రాంతం ఎగువన ఉంది. ఈ ప్రాజెక్టు దిగువున ఉంది. ఇక్కడ ఒక బ్యారేజ్ ఉంటే నీటి సమస్య తొలుగుతుంది. సిద్దేశ్వరం వద్ద ఒక ఐకానిక్ బ్రిడ్జి మంజూరు అయింది. ఆ బ్రిడ్జి తో పాటు అక్కడ ఒక బ్యారేజ్ ఏర్పాటు చేస్తే 60 టీఎంసీల నీరు సద్వినియోగం చేసుకోగలుగుతాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పరిశీలించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... 20 సంవత్సరాలు అనంతరం జూలై మాసంలో ప్రాజెక్టు నిండడం శుభదినంగా పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో ఈ ప్రాజెక్టు నిండింది. అన్నిచోట్లకు నీరు పంపేందుకు కృషి చేస్తాం. గిట్టని వారు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన అవన్నీ అధిగమించి అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. 2014-19 కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీటి వాటాలకు చాలా సమస్యలు ఉన్నా... పట్టిసీమ ఏర్పాటు చేసి రాయలసీమకు నీరు ఇచ్చి ఆదుకున్న ఘనత మన ముఖ్యమంత్రిది. ఈ ప్రాంతంలో త్రాగడానికి నీరు లేదు. 15 రోజులకు ఒకసారి నీరు వస్తోంది. త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి విన్నవించారు. ఇక్కడ గతంలో అభివృద్ధికి రూ. 17 కోట్లు ఇచ్చారు. 3500 కుటుంబాలకు పట్టాలు ఇచ్చాము. ఇక్కడ భూ ఆక్రమణలు ఎక్కువ అయ్యాయి. ఈ ప్రాంతంలో చదువుకున్న పిల్లలు ఉన్నారు నిరుద్యోగ సమస్య ఉంది ఇక్కడ ఒక స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గౌరు చరితారెడ్డి, కోట్ల జయప్రకాశ్ రెడ్డి, గిత్త జయసూర్య, ఎమ్మెల్సీలు, వివిధ నాయకులు, వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీక 'రణం' కు ఎవరికి అనుకూలం.!

## బిజెపికా.? కాంగ్రెస్ కా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 01: ఎట్టకేలకు మూడు దశాబ్దాల వర్గీకరణ నిరీక్షణకు సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడింది.విద్య, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు మద్దతుగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పును ఇచ్చింది. 2004 సంవత్సరంలో ఐదుగురు జడ్జీలతో కూడిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. వాస్తవానికి 2000 సంవత్సరం నుంచి నాలుగేళ్ల పాటు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తూ వచ్చారు. అయితే మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ హక్కుల రిజర్వేషన్ సమితి (ఎంఆర్పీఎస్) వర్గీకరణతో దళితులకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తారు.

ముఖ్యంగా మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఆరోపణల నేపథ్యంలో గత ఏడాది మంద కృష్ణ మాదిగకు మోదీ మద్దతునిస్తూ ఎస్సీ వర్గీకరణపై హామీ నివ్వడంతో మోదీకి సపోర్టుగా నిలిచారు మంద కృష్ణ. తెలంగాణలో మాదికగ ఓటు బ్యాంకు ఎక్కువ. కేవలం ఎస్సీ నియోజకవర్గాలలోనే కాకుండా జనరల్ కేటగిరీలోనూ మాదిగల భాగస్వామ్యం ఎక్కువ. గత ఎన్నికలలో బీజేపీ తన ఓటు బ్యాంకును ఈ రకంగా పెంచుకోగలిగింది. అగ్రకులాల మాదిరిగానే దళిత కులాలలోనూ ఎక్కువ, తక్కువ బేధాలు ఉన్నాయి. ఎస్సీలో 59 ఉపకులాలు ఉన్నాయి. మిగిలిన కులాలతో పోలిస్తే మాదిగ జనాభా సంఖ్యే ఎక్కువ.2004లో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజ్యాంగ సవరణ చేయాలని అసెంబ్లీలో తీర్మానించింది. అయితే కేంద్ర ప్రభుత్వం 2007లో ఓ కమిషన్ ఏర్పాటు చేసింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దీనిని అంత సీరియస్ గా తీసుకోలేదు. దీనితో మొదటినుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వస్తున్న మాదిగలు కాంగ్రెస్ ను వ్యతిరేకించడం ఆరంభించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా కేవలం వంద రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరిస్తామని చెప్పి మాట తప్పారు. అప్పటినుంచి పదేళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు చేస్తూ తమ వినతులు వినమని ప్రభుత్వాధినేతలకు చెబుతూ వస్తునే ఉన్నారు. అయితే 2023 ఎన్నికలలో మోదీ ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. పైగా మాదిగ హక్కుల డిమాండ్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దీనితో మోదీకి మద్దతుగా ఎస్సీలు తమ ఓటును బీజేపీకి వెయ్యాల్సిందిగా మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఎలాగైనా తెలుగు రాష్ట్రాలలో వచ్చే ఎన్నికలలో బీజేపీ పాగా వేద్దామని భావిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో మాదిగ ఓటు శాతం ఎక్కువే. అందుకే ఎలాగైనా వారి ఓటు బ్యాంకుతో ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలలో పాగా వేద్దామని భావిస్తోంది బీజేపీ. అయితే బీజేపీకి అసలైన పరీక్ష ముందుంది. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని సీఎం చేస్తామని ప్రకటించింది బీజేపీ. అయితే అధికారంలోకి వచ్చే సీట్లు రాబట్టలేకపోయింది. ఇప్పుడు బీజేపీ ముందు ఒకటే లక్ష్యం. తెలంగాణ స్థానిక ఎన్నికలలో ఎస్సీల మద్దతుతో ఎక్కువ శాతం సీట్లు గెలుచుకోవాలని చూస్తోంది. అయితే బీజేపీకి మొదటినుంచి అగ్రకులాలకు మద్దతు ఇస్తుందనే అపవాదు ఉంది.ఇప్పుడు తెలంగాణకు పార్టీ అధ్యక్షుడిగా ఎవరని చేయాలనే అంశంపై తీవ్ర తర్జనభర్జనలు జరుగుతున్నాయి పార్టీలో. బీసీల తరపున ఈటలకి ఇస్తారా లేక డీకే అరుణకి అధ్యక్ష పదవిని కట్టబెడతారా అని ఊహాగానాలు చేస్తున్నాయి. ఇప్పుడు కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీలను మచ్చిక చేసుకోవాలంటే ఎస్సీ వర్గానికి చెందిన నేతను పార్టీ అధ్యక్షుడిగా చేస్తే రాబోయే ఎన్నికలలో తమ పార్టీకి భారీ మద్దతు లభించినట్లవుతుందని కొందరు సీనియర్లు సూచిస్తున్నారు. కాంగ్రెస్ కూడా అధ్యక్షుడి ఎంపికపై డైలమాలో ఉంది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు కనీసం ఇప్పుడైనా ఎస్సీ అభ్యర్థికి మద్దతుగా అధ్యక్ష పీఠం అప్పగిస్తాయా? అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్ట్ గ్రీన్ సిగ్నల్..

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు01: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయ స్థానం తమ తీర్పులో చెప్పింది.ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. ఇవాళ నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. సిజెఐ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 'ఇవి చెన్నయ్య వి ఎస్ స్టేట్ ఆఫ్ ఏపీ' కేసులో.. 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది.సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30



ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు.

కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉపవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి.ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ అన్నారు.: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్వాగతించారు. కీలక తీర్పు ఇచ్చిన న్యయామూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్షా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చాలా సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ విజయం కోసమే 30 ఏళ్లుగా పోరాటం చేశాం. ఎందరినో ఉద్యమకారులను కోల్పోయామన్నారు. అయినా పట్టువదలకుండా ఉప వర్గీకరణ సాధించుకున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని ఆరోపించారు.

ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని భావించి ఇన్నేళ్లు పోరాటం చేశామన్నారు మందకృష్ణ. ఈ పోరాటంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని ఎన్నో కుట్రలు విమర్శలు ఎదుర్కొన్నామని అయినా సహనం కోల్పోకుండా ప్రయత్నించామన్నారు మందకృష్ణ. అయితే ఇది ఒకరి గెలుపో ఇంకొకరి ఓటమినో కాదన్నారు. దళితుల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. రానురాను ప్రభుత్వ రంగాల్లో వర్గీకరణ పరిధి తగ్గిపోతుందని అది పెంచేందుకు అందరి నాయకులు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు మందకృష్ణ. అప్పటి నుంచి జాతికి జరిగిన అన్యాయాన్ని సరి చేసేందుకు పోరాడామని తెలిపారు. ఈ పోరాటంలో ఎమ్మార్పీఎస్కు అండగా నిలిచిన వారందరికీ మందకృష్ణ ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. తీర్పను అమలు చేయాల్సిన పరిస్థితి అన్ని రాష్ట్రాలపై ఉందని ఎవరూ తప్పించుకోలేరని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వేళ ఇప్పటికే వేసిన ఉద్యోగ నోటిఫికేషన్లు అపాలని మందకృష్ణ మాదిగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రిక్వస్ట్ చేశారు. వీలైనంత త్వరగా రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ అమలుకు జనాభా లెక్కలతో పని లేదని డాటా అంతా ప్రభుత్వాల వద్ద సిద్ధంగా ఉంది తెలిపారు. త్వరలోనే విజయోత్సవ సభ నిర్వహిస్తామని తమకు సహకరించిన వారందరికీ ఆ సభలో సన్మానిస్తామని ప్రకటించారు.

# జగన్ కు వైసీపీ ఎంపీల రాజీ 'నామాలు'.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 01: వైసీపీ పతనం కొనసాగుతోంది. ఎన్నికలలో ఘోర పరాజయం తరువాత ఆ పార్టీ పయనం పతనం నుంచి పతనం దిశగా వేగంగా సాగుతోంది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ వైసీపీ అధినేత ఢిల్లీ ధర్నా నవ్వుల పాలైంది.అలాగే విపక్ష హోదా కోరుతూ జగన్ కోర్టును ఆశ్రయించడం, హోదా ఇస్తే తప్ప సభకు హాజరు కాబోమనడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తెలుగుదేశం పార్టీకి సమయం ఇవ్వకుండా విమర్శల దాడికి దిగడాన్ని వైసీపీ నేతలే వ్యతిరేకిస్తున్నారు. కేతిరెడ్డి వంటి వారైతే ఈ విషయాన్ని బాహాటంగానే చెబుతూ పార్టీకి దూరమైతే.. బొత్స వంటి వారు మీడియా సమావేశాలలో పరోక్షంగా జగన్ తప్పిదాలను ఎత్తి చూపుతున్నారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా జగన్ హస్తిన వేదికగా చేపట్టిన ధర్నాకు ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు దుమ్మా కొట్టి మండలి సమావేశాలకు హాజరై తన ధిక్కారాన్ని వ్యక్తం చేశారు. ఇవన్నీ



చాలవన్నట్లు జగన్ ధీమాను, ధైర్యాన్ని నీరుగార్చే విధంగా ఏకంగా ఆరుగురు వైసీపీ రాజ్యసభ సభ్యులు రాజీనామాస్త్రం ప్రయోగించడానికి రెడీ అయిపోయారు. వైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యులు ఉన్నారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ కు రాజ్యసభలో పూర్తి బలం లేకపోవడంతో తన పదకొండు మంది రాజ్యసభ సభ్యుల అవసరం మోడీ ప్రభుత్వానికి ఉంటుందన్న ధీమా జగన్ లో ఉంది.

ఇప్పుడా ధీమా కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. రాజ్యసభ సభ్యుల బలంతోనే ఆయన ఇండియా కూటమి వైపు ఇంకా స్పష్టంగా చెప్పాలంటే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఆ బలమే లేకపోతే అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి జగన్ ను పట్టించుకునే పరిస్థితి ఉండదు. అందుకే వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామా బాట జగన్ ను భయపెడుతోంది.

ఆందోళనకు గురి చేస్తున్నది. ఇంతకీ వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాల ప్రచారానికి తెరలేపిందెవరంటే స్వయంగా జగన్ సొంత పత్రికే. ఆ పత్రికలో వైసీపీకి చెందిన ఆరుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయనున్నారని పేర్కొంది. రాజ్యసభ సభ్యత్వానికి, పార్టీకీ రాజీనామా చేసి తెలుగుదేశం గూటికి చేరనున్నారనీ పేర్కొంది. అలా రాజీనామా చేసిన వారికి టీడీపీ మళ్లీ అదే రాజ్యసభ సభ్యత్వం ఇస్తుందని జోస్యం కూడా చెప్పింది. తొలి నుంచీ అంటే సార్వత్రిక ఎన్నికలలో ఓటమి తరువాత నుంచీ వైసీపీ నుంచి వలసలపై రాజకీయవర్గాలలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పుడు వైసీపీ ఎంపీల రాజీనామాల వార్తతో ఆ వలసల ఒరవడి ఆరుగురితో ఆగే అవకాశాలు లేవని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 2 ఆగష్టు 2024

# జాతీయ ఎస్.సి కమీషన్ ఆదేశాల మేరకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు01:
నేషనల్ ఎస్.సి కమీషన్ వారి ఆదేశాలను అమలు చేయాలని కడప ఆర్జేడీ, కర్నూలు డిఈఓ లకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

02.11.2019నాడు అక్రమంగా ఎల్.పి హిందీ నుండి ఎస్.ఎ హిందీ పదోన్నతి నిలిపివేసి వేధించి 15 నెలల తరువాత పదోన్నతి కల్పించి గడివేముల మండలం బిలకలగూడూరుప్రాథమికోన్నత పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వకుండా కోవెలకుంట్ల మండలం రేవనూర్ హైస్కూల్ పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.



కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఒక అడ్రస్ లేని తప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పిర్యాదు స్వీకరించి, నియమ నిబంధనలకు విరుద్ధంగా 30.08.2022న సమాచార హక్కు చట్టం 2005 దుర్వినియోగం సాకుతో సస్పెండ్ చేసి, ఉద్దేశ్యపూర్వకంగా, అక్రమంగా హలహర్వి మండలం కొకర్చేడు హైస్కూల్ లో పోస్టింగ్ ఇచ్చి వేధించి ఏకంగా తప్పుడు నివేదికల ద్వారా ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందని తెలిపారు.కర్నూలు విద్యాశాఖ అధికారులు కె.సతీష్ కుమార్, ఎస్.ఎ హిందీ అను తనను అక్రమంగా సస్పెన్షన్, అక్రమంగా పోస్టింగ్, అక్రమంగా ఉద్యోగం నుండి తొలగింపు పై నేషనల్ ఎస్.సి కమీషన్ లో పిర్యాదు చేసినట్లు, స్పందించిన నేషనల్ ఎస్.సి కమీషన్ 05.07.2024న హైదరాబాద్ లో హియరింగ్ నిర్వహించి కె. సతీష్ కుమార్, ఎస్.ఎ హిందీ సస్పెన్షన్ అక్రమంటూ నిర్ధారణ చేసి తక్షణమే పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

హియరింగ్ నకు హాజరైన అప్పటి ఆర్జేడీ కడప వై. రాఘవరెడ్డి 15 రోజుల్లో పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

నేటికీ 26 రోజులు గడిచినా కడప ఆర్జేడీ ఆఫీసు అధికారులు, కర్నూలు డిఈఓ ఆఫీసు అధికారులు .నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు.

నేషనల్ ఎస్.సి కమీషన్ వారి ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, సముచిత స్థానం లో పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని కడప ఆర్జేడీ, కర్నూలు డిఈఓ లకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మరియు హిందీ టీచర్ కె సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు01: అగష్టు 1 స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బాలగంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బాల గంగాధర్ తిలక్ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

# పెన్షన్ల పంపిణీ పై శ్రద్ధ కనపర్చిన ఎంపీడీవో ను ఘనంగా సన్మానించిన

**నేటి వార్త జిల్లా ఇంచార్జ్ ఇస్మాయిల్ .**



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 01:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బండి ఆత్మకూరు మండలంలో ఎంపీడీవో విజయరావు బాధ్యతగా తీసుకొని సిబ్బంది సహకారంతో మండలంలో దాదాపు 98 శాతం పెన్షన్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నేటి వార్త జిల్లా ఇన్చార్జి ఇస్మాయిల్ ఎంపీడీవో విజయరావును ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే కాకునూరు గ్రామంలో 100కు 100% పెన్షన్లు పంపిణీ చేసిన జూనియర్ అసిస్టెంట్ ఫణీంద్ర శర్మను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ పెన్షన్ల కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో విజయరావు సమీక్ష సమావేశం నిర్వహించి పెన్షన్ల పంపిణీ పై ఎవరు కూడా అశ్రద్ధ వహించకూడదని ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకే ప్రారంభం కావాలని సూచించడం జరిగింది. ఎంపీడీవో విజయరావు సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉదయం 5:30 గ్రామాలకు చేరుకొని పెన్షన్ల పంపిణీ చేపట్టారు. పెన్షన్ల పంపిణీ పై ఎప్పటికీ ఎప్పుడు ఎంపీడీవో పర్యవేక్షణ చేస్తూ సాయంత్రం లోపల దాదాపు 98 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఎంతో బాధ్యతగా వేకువజామున 5:30 గ్రామాలకు చేరుకుని అవ్వ తాతలకు పెన్షన్ అందజేయడంతో ఆయా గ్రామాల్లో అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో పెన్షన్ల పంపిణీ పై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీడీవో విజయరావును నేటి వార్త జిల్లా ఇంచార్జ్ ఇస్మాయిల్ నేటి వార్త దినపత్రిక తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించడం జరిగింది.

## సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కోసం

# కేంద్రంతో చర్చిస్తా..!

**-నంద్యాల ఎంపి శబరి సూచనలు తీసుకుంటాం.**
**-రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు**



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 01:
నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐ కానిక్ ( తీగల వంతెన ) బ్రిడ్జికి బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి సూచనలు పరిగణలోకి తీసుకొని రాయలసీమకు కృష్ణానది నీరు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

ఈ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి ముఖ్యమంత్రినుద్దేశించి మాట్లాడుతూ సార్ కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ 167 కె జాతీయ రహదారి మంజూరు చేసి నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన ) మంజూరు చేసిందని, ఈ తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) వల్ల రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని, శ్రీశైలం ప్రాజెక్టు కు ఎగువన రాయలసీమ ఉందని, కృష్ణానది నీరు రాయలసీమకు ఉపయోగపడాలంటే తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సుమారు 60 టిఎంసి ల నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు అందుతాయని ఎంపి శబరి వివరించారు.

సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయడం వల్ల రాయలసీమ కరువు, వలసలకు పరిష్కారం లభిస్తుందని, ఎలాంటి భూసేకరణ అవసరం లేదని, శ్రీశైలం ప్రాజెక్టులో పూడిక నివారణకు, ప్రాజెక్టు జీవిత కాలం పెరిగేందుకు, తక్కువ ఖర్చుతోనే బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయవచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఐదు మంది సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు ప్రభుత్వానికి నివేదికలు కూడా ఇచ్చారని, మీరు కూడా ముఖ్యమంత్రి హోదాలో గతంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం చేసి, పోలవరం కుడికాలువ నుంచి కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చి ఇక్కడ ఆదా అయ్యే నీరు శ్రీశైలం ప్రాజెక్టులో ఆపి కరువు రాయలసీమకు అందిద్దామని, దీంతో ఇటు కృష్ణా డెల్టా, అటు కరువు రాయలసీమను కాపాడుకోవచ్చని తెలిపారని, పట్టీసీమ పూర్తి చేసిన ఘనత మీకే దక్కుతుందని, ప్రస్తుతం పట్టీసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందిస్తున్నారని, ఇక్కడ ఆదా అయ్యే నీరు శ్రీశైలంలో ఉంచి రాయలసీమకు అందించాలని కోరారు.

రాయలసీమ గుండా తుంగభద్ర, కృష్ణానదులకు వరద వచ్చి శ్రీశైలం దాటి తరాలిపోతున్నా రాయలసీమలో సాగు, తాగునీటికి కరువు ఏర్పడిందని, శ్రీశైలం, సున్నిపెంటలో కూడా తాగునీటి కటకటనే అన్నారు. వారానికి ఒక సారి సున్నిపెంటలో తాగునీరు అందుతుందన్నారు.

ఇప్పటికే సిద్దేశ్వరం వద్ద ఐ కానిక్ బ్రిడ్జి బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయాలని తాను ఈ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళానని, ముఖ్యమంత్రిగా మీరు కూడా కేంద్రంపై వత్తిడి తెస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎంపి శబరి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్రంతో మాట్లాడాలి సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం పనిచేద్దాం అని ముఖ్యమంత్రి ఎంపీ శబరికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి , న్యాయశాఖ, ముస్లిం మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, తదితరుల ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సున్నిపెంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన "మాతృభూమికి కళార్చన"

# సాంస్కృతిక పోటీలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు01: కళా రాధన, నంద్యాల సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించే "మాతృభూమికి కళార్చన" పోటీలు గురువారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాలలో గత 24 సంవత్సరాలుగా ఆగస్టు నెలలో విద్యార్థులలో దేశభక్తి భావాలను పెంపొందించే దిశలో అనేక రకాల పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీలను ఈ సంవత్సరం కళారాధన రజతోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళారాధన సంస్థ 2000 సంవత్సరంలో స్థాపించడం జరిగిందని , ఈ సంవత్సరం ఆగస్టు నుండి వచ్చే సంవత్సరం ఆగస్టు వరకు రజతోత్సవ సందర్భంగా అనేక సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించాలని ప్రణాళిక రూపొందించామని అందులో మొట్టమొదటి కార్యక్రమంగా ప్రతి ఏటా నిర్వహించే మాతృభూమి కళార్చన పోటీలు ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.పోటీలకు సంబంధించిన వివరాలను బాలాజీ కాంప్లెక్స్ లో సంధ్య టాకీస్ దగ్గర ఉన్న కళారాధన కార్యాలయంలో తెలుసుకోవచ్చని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు,కళారాధన యువజన విభాగం అధ్యక్షులు రంగనాథ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.మొదటి రోజు లఘు చలనచిత్ర విశ్లేషణ, చిత్ర పట విశ్లేషణ తదితర పోటీలు జరిగాయి.శుక్రవారం వివేకానంద ఆడిటోరియంలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులకు ఆంగ్ల రైమ్స్, సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో తెలుగు పద్య పఠనం పోటీలు నిర్వహిస్తారు.శని, ఆదివారాలలో దేశభక్తి, సాధారణ,జానపద, శాస్త్రీయ పాటల పోటీలు సోలో మరియు బృంద విభాగాలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో, సోలో వాద్య సంగీతం పోటీలు జరుగుతాయి.

# మహిళలపై జరుగుతున్న అక్కృత్యాలపై మహిళా కమిషన్ సీరియస్.!

**-పలు ఘటనలపై సూమోటో కేసుల విచారణకు స్వీకారం.**
**-పోలీసు ఉన్నతాధికారులకు కమిషన్ లేఖలు.**




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 01:
రాష్ట్రంలో పలుచోట్ల మహిళలపై జరిగిన అకృత్యాలపై మహిళా కమిషన్ సీరియస్ గా స్పందించింది. ఈ మేరకు కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి గురువారం మీడియాలో ప్రచురితమైన పలు ఘటనలను కమిషన్ సూమోటోగా స్వీకరించి విచారించాలని నిర్ణయం తీసుకున్నారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజెర్లలో జనసేన నేత వేధింపులకు తాళలేక కృష్ణవేణి అనే మహిళ బలవన్మరణానికి సంబంధించిన ఘటనపై తక్షణమే చర్యలు చేపట్టి నివేదిక పంపాలని పల్నాడు ఎస్పీని కోరుతూ లేఖ పంపారు. అదేవిధంగా ఒంగోలు జిల్లా మోటుమాల కేజీబీవీలో ఇంటర్ బాలిక ప్రసవంపై కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి ఆరా తీశారు. స్థానిక మహిళా శిశు సంక్షేమ అధికారులతో పాటు జిల్లా ఎస్పీలను లేఖల ద్వారా ప్రాథమిక విచారణ నివేదికలు అడిగారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామానికి చెందిన అయిలూరి సంతోష లక్ష్మి టీడీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని కోరడం... స్థానిక పోలీసులు పట్టించుకోని వైనంపై పత్రికల్లో వచ్చిక కథనంపై కూడా మహిళా కమిషన్ దృష్టి పెట్టింది. చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలానికి చెందిన ఓ ఉన్మాది కన్న కూతురిని ఛార్జింగ్ వైర్ తో గొంతునులిమి చంపిన వైనంపై కూడా మహిళా కమిషన్ సీరియస్ గా స్పందించి చిత్తూరు ఎస్పీకి దర్యాప్తు నివేదికను పంపాలని లేఖలో కోరారు. వరుస సంఘటనలు చూస్తే మహిళలపై, బాలికలపై హత్యలు, హత్యాచారాలు విపరీతంగా జరుగుతున్నాయి. ఈ దాదులను ఆపేలాగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# టార్గెట్ జగన్.!

## వైయస్ షర్మిల వ్యూహం ఏమిటి.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు01:

ఒకరు మొండి.. ఇంకొకరు జగమొండి.. ఇద్దరూ ఇద్దరే.. ఎవరూ తగ్గరు.. నువ్వొకటంటే.. నేను వందంటా..! మాటకు మాట.. అన్నట్లు సాగుతోంది అన్నాచెల్లెళ్ల యుద్ధం.ఎన్నికల ముందు వరకు ఓ స్థాయికే పరిమితమైన ఈ పొలిటికల్ ఫైట్%ా% ఫలితాల విడుదల తర్వాత రెట్టింపైంది%ా% ఇద్దరూ విపక్షంలోనే ఉన్నా%ా% ప్రతిపక్షం వర్సెస్ ప్రతిపక్షంగా జరుగుతున్న యుద్ధం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. అన్నపై పై చేయి సాధించేలా అడుగులేస్తున్న చెల్లెలు వ్యూహమేంటి?

### యుద్ధంలో పైచేయి సాధించేందుకు చెల్లెలి పోరాటం..

ఏపీ రాజకీయాల్లో అన్నాచెల్లెళ్ల యుద్ధం ఆసక్తికరంగా మారుతోంది. ఇద్దరి మధ్య సోషల్ మీడియా వేదికగా ట్వీట్ల యుద్ధం ఓ రేంజ్‌లో సాగుతోంది. ప్రతిపక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్లు సాగుతున్న ఈ యుద్ధంలో పైచేయి సాధించేందుకు చెల్లెలు తెగ పోరాడుతున్నారు. తండ్రి వారసత్వంతో ఇద్దరూ రాజకీయాల్లో అడుగుపెట్టినా%ా% చెరోదారి ఎంచుకోవడమే పాలిటిక్స్‌ను హాట్ హాట్‌గా మార్చేసింది. ఈ ఇద్దరిలో ఒకరు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్, మరొకరు ఆయన చెల్లెలు వైఎస్ షర్మిల. వైసీపీ అధినేత జగన్‌తోపాటు రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల%ా% జగనన్న బాణంగా చెప్పుకుని ప్రజల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఇప్పుడు అదే జగనన్నపై గురి పెట్టి వార్తల్లో నిలుస్తున్నారు షర్మిల.

### వైఎస్ షర్మిల టార్గెట్ ఏంటి?

పీసీసీ చీఫ్‌గా నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న షర్మిల%ా%. ముఖ్యంగా తన సోదరుడు, మాజీ సీఎం జగన్‌నే టార్గెట్ చేస్తున్నారు. గతంలో అధికారంలో ఉండగా, జగన్‌ను షర్మిల విమర్శించినా ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. విపక్షంలో ఉన్నవారు అధికార పార్టీని విమర్శించడంలో తప్పులేదన్నట్లే చూశారు. ఐతే జగన్ ఓడిన తర్వాత కూడా ఆయనపై మాటల దాడిని ఆపలేదు షర్మిల. జగన్ ప్రతిపక్షంలోకి వచ్చాక మరింత డోసు పెంచి విరుచుకుపడుతుంటమే రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. పదునైన మాటలు.. ఘాటైన ట్వీట్‌లతో షర్మిల యుద్ధం కొనసాగించడంతో ఆమె టార్గెట్ ఏంటి? అన్న చర్చకు కారణమవుతోంది.

### తను కూడా సీఎం కావాలనే కలలు కంటున్న షర్మిల

తండ్రి రాజశేఖర్‌రెడ్డి మరణం తర్వాత సీఎం పదవిని కోరుకున్న జగన్‌రెడ్డికి షర్మిల మద్దతు తెలిపారు. వరుసగా రెండు ఎన్నికల్లో ఆయన తరఫునే ప్రచారం చేశారు. కానీ, గత ఎన్నికల ముందు ఆయనతో విభేదించి ప్రతిపక్ష పాత్రను ఎంచుకున్నారు షర్మిల. అప్పటి నుంచి ప్రతి రోజూ ఏదో ఒక విషయమై జగన్‌ను టార్గెట్ చేస్తున్న షర్మిల%ా% తన తండ్రి వారసత్వాన్ని అందుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత%ా% ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించాలనే వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. తన తండ్రి అనుచరులు, అభిమానులే ఎక్కువగా వైసీపీలో ఉండటంతో%ా%. వారిని ఆకర్షించడం ద్వారా కాంగ్రెస్‌ను బలోపేతం చేసి%ా% తను కూడా సీఎం కావాలనే కలలు కంటున్నారు షర్మిల. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు అన్న జగన్‌ను గురిపెట్టి%ా% ఆయనను బలహీనుడని నిరూపించేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు.

### ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించాలనే వ్యూహాత్మక అడుగులు..

ఏపీ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని భావిస్తోన్న షర్మిల%ా% ఇటు అధికార కూటమితో యుద్ధం చేస్తూనే%ా% వైసీపీని ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు. జగన్ ఢిల్లీ పర్యటనపై విమర్శలు ఎక్కుపెట్టడమే కాకుండా%ా% ప్రతిపక్ష హోదా ఇవ్వనిదే అసెంబ్లీకి వెళ్లనని ఆయన చేసిన ప్రకటనతో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీకి రాకపోతే శాసనసభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక అంతటితో ఆగకుండా.. జగన్‌ను మ్యూజియంలో పెట్టాలని డిమాండ్ చేయడం ద్వారా అన్నపై పోరాటంలో వెనక్కి తగ్గేదేలే అన్న సంకేతాలు పంపుతున్నారు.

### ఏపీ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని భావన.

ఆమె విమర్శలకు కౌంటర్ ఇచ్చే క్రమంలో షర్మిల సీఎం చంద్రబాబు డైరెక్షన్ లో పని చేస్తున్నారని వైసీపీ చేసిన విమర్శలపైనా ఘాటుగానే సమాధానమిచ్చారు షర్మిల. అన్నపై పోరాటంలో మాటలు, ట్వీట్‌లే కాకుండా ప్రజా సమస్యలకు కూడా కారణం జగన్ పాలనే అన్న విషయాన్ని లేవనెత్తుతూ జగన్ కన్నా, అన్ని రకాలుగా తానే ఎక్కువ అనే కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చినికి చినికి గాలివానగా మారుతోంది.. మొత్తానికి జగన్‌పై పైచేయి సాధించే ప్రయత్నంలో షర్మిల ఇంకేమి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

## -ఏసీ వెంకటసుబ్బయ్య దండోరా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:

ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జిల్లా దండోరా ఎంఆర్పిఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీ వెంకటసుబ్బయ్య దండోరా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డా.జి బాలస్వామి న్యాయవాది దండోరా ఎంఆర్పిఎస్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్, దండోరా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ మాదిగ, పిడుదుల బాలయ్య దండోరా ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, న్యాయవాది వనుము శ్రీనివాసులు, కొముపాలెం సునీల్ దండోరా నంద్యాల పట్టణ అధ్యక్షుడు, జి.సర్వయ్య దండోరా ఎంఆర్పిఎస్ నంద్యాల జిల్లా కార్యదర్శి , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పు సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్ ఇమామ్ హుస్సేన్ మైనార్టీ నాయకుడు పాల్గొని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేక్ కట్ చేసి వర్గీకరణ తీర్పు సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు మేలు చేసే విధంగా అన్ని భాగాలలో వారి వాటా వారికి న్యాయపరంగా, సామాజికపరంగా, దక్కాలని కోరారు. ఈ సందర్భంగా ఏ.సీ వెంకటసుబ్బయ్య దండోరా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ



ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల, వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటీషన్ను విచారించి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం చాలా హర్షించదగ్గ విషయమని, దీని వల్ల ఎస్సీ ఎస్టీలలోని వెనుకబడిన కులాలకు న్యాయం జరుగుతుందని మాదిగల 30 సంవత్సరాల పోరాట ఫలితమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులైన దండోరా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్జే ప్రకాష్ మాదిగని ,ప్రముఖ న్యాయవాది గిరిధర్ మాదిగల సేవలను సుప్రీంకోర్టులో వారు చేసిన కృషిని గుర్తు చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దండోరా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వెలువడించిన జడ్జిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మారుమూల గ్రామాల్లోని దళిత నాయకులు, యువత పోరాటం వృధా అవ్వలేదని వెంటనే ఏపీ రాష్ట్ర



ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేసేలా ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాది వనుము శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి సుప్రీంకోర్టు తీర్పు వెలవడం వల్ల సముచితమైన న్యాయం మాదిగలకు జరిగినందు వల్ల వారు ఇరువురికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముపాలెం సునీల్, పిడుదుల బాలయ్య , జి సర్వయ్య, తదితరులు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పిస్తూ చంద్రబాబు నాయుడు మాదిగలుకు చేసిన మేలును ఆయన చేసిన కృషిని,గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి చంద్రబాబు నాయుడు కి మాదిగలు ఎల్లవేళల కృతజ్ఞులుగా ఉంటామని తెలియజేశారు.

# సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుతో మాదిగలకు న్యాయం



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు01: ఒకటిగత 30 సంవత్సరాల నుంచి మానేసి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన వీరోచితమైన పోరాటాలు అమరుల త్యాగాలు మాదిగల కల నెరవేరిన రోజు ఈ రోజు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి జడ్జిల కమిటీ ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందించి వెంటనే ఏపి రాష్ట్రాలు వర్గీకరణ కావాలంటే వెంటనే చేసుకోవచ్చుని ఇచ్చిన జడ్జిమెంట్తో మాదిగలకు న్యాయం గెలిచిందని మాదిగలతోనే పాటుగా ఎస్సీలలోని 59 ఉపకులాల జనాభా నిష్పత్తి ప్రకారం వారి వాటా దక్కిందని ఇందుకు కృషి చేసిన సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానానికి మరియు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ కూటమికి అలాగే రాష్ట్రంలో ఇండియా కూటమిలో భాగమైన తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మా అన్న శ్రీ మందకృష్ణ మాదిగ తరఫున మరియు మాదిగ విద్యార్థి సమాఖ్య తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా 30 సంవత్సరాలు మాదిగల పోరాటం కోసం మా అన్న శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేసిన పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో నంద్యాల రాజ్ థియేటర్ దగ్గర పెద్ద ఎత్తున విద్యార్థులతో బాణాసంచా బాణసంచా కాల్చి కేకులు కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ తెలుగుదేశం పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చికి నాగార్జున మాదిగ, బిజెపి నాయకులు విశ్వహిందూ పరిషత్ సాయి , బీసీ విద్యార్థి సంఘం నాయకులు వంకిరి రామచంద్రుడు,



గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల కన్వీనర్ రవీంద్ర నాయక్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి ద్వారకొండ నర్సింలు మాదిగ, మా జన సోషలిస్టు పార్టీ నంద్యాల ఉమ్మడి మండల నాయకులు శివ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు జిల్లా నాయకులు బొచ్చు విష్ణు మాదిగ, బన్నీ మాదిగ, అనాథకుల పోరాట సమితి నాయకులు అనుపరి శ్రీనివాసులు మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దెబ్బల సురేంద్ర మాదిగ, నంద్యాల టౌన్ నాయకులు రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో శాంతి అవినీతి బాగోతాలు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు01: ఒకటిగత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకుని నేతలు సాగించిన దందాలు అన్నీఇన్నీ కావు. వారి అండ చూసుకుని అధికారులు కూడా బరితెగించారు. ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌గా పనిచేసిన శాంతి వ్యవహారమే ఇందుకు ఉదాహరణ.తన పరిధి కాకున్నా.. తనకు అధికారం లేకున్నా దేవాదాయ ఆస్తులను అడ్డగోలుగా అప్పగించేశారు.

పాయకరావుపేటలోని ఈ దుకాణాలకు ఎలాంటి బహిరంగ వేలం లేకుండానే లీజులు పొడిగించారు. అనకాపల్లి జిల్లాలోని పలు దేవాలయాలకు సంబంధించిన దుకాణాలు, భూముల లీజులను నిబంధనలకు విరుద్ధంగా పొడిగించి అవకతవకలకు పాల్పడ్డారు. నాడు ఆమె ఏమి చేసినా అడిగేవారే లేరు. వైకాపా పెద్దలతో పరిచయాలుండడంతో దేవాదాయ శాఖలో ఆమె చెప్పిందే వేదం అన్నట్లుగా నడిచింది. ప్రభుత్వం మారిన తర్వాత ఆమె లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో శాంతి రెండేళ్లు పైగా సహాయ కమిషనర్‌గా పనిచేశారు. ఆ సమయంలో జరిగిన వ్యవహారాలపై ప్రభుత్వం విచారణ చేపట్టగా పలు ఉల్లంఘనలు వెలుగుచూశాయి.

అనకాపల్లి సిద్ధి లింగేశ్వరస్వామి ఆలయానికి ప్రధాన రహదారిని ఆనుకొని 14 దుకాణాల వాణిజ్య సముదాయం ఉంది. వీటిలో ఎనిమిది దుకాణాలకు 2022లో లీజు ముగిసింది. వీరికే ఇవ్వాలంటే 50 శాతం అద్దె పెంచి ఉన్నతాధికారుల అనుమతితో ఇవ్వొచ్చు. ఈ దేవాలయం డిప్యూటి కమిషనర్ పరిధిలో ఉంది. లీజు ప్రతిపాదన పంపాలంటే ఆ స్థాయి అధికారే పంపాలి. జిల్లా అధికారికి అధికారం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లా అధికారి



హోదాలోనే శాంతి లీజు ప్రతిపాదనలు పంపి ఉన్నతాధికారుల ఆమోదం తీసుకున్నారు.

ధారమఠం ధారమల్లేశ్వర స్వామి, కల్యాణలోవ కల్యాణపోతురాజు దేవాలయాలకు ఒక్కరే ఈవో, ఒక్కరే ఇన్‌స్పెక్టర్. శివరాత్రి జాతర తర్వాత హుండీ లెక్కంపు చేపట్టాలి. రెండు దేవాలయాలకు ఒకేసారి హుండీ లెక్కింపు చేపట్టారు. కల్యాణపులోవ హుండీ లెక్కింపులో ఈవో, ఇన్‌స్పెక్టరు పాల్గొన్నారు. తర్వాత ధారమల్లేశ్వర ఆలయ హుండీ లెక్కింపు చేపట్టాలని భావించారు. అయితే ఆదే రోజు విశాఖలోని ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న వివాదాస్పద అధికారి శ్రీనివాసరాజును పంపించి ధారమల్లేశ్వర ఆలయం హుండీ లెక్కించారు. హుండీ లెక్కింపు రిజిస్టర్‌లో మాత్రం రెండు చోట్ల ఈవో పాల్గొన్నట్లు సంతకాలుండడం అనుమానాలకు తావిస్తోంది. హుండీ రికార్డులు, నగదులు నర్సీపట్నం తీసుకువెళ్లి అక్కడ సంతకాలు ఫోర్జరీ చేయించారనే ఆరోపణలున్నాయి.

అనకాపల్లిలోని ప్రధాన రహదారి పక్కనున్న సిద్ధి లింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన వాణిజ్య దుకాణ సముదాయం

బహిరంగ వేలం లేకుండానే..

చోడవరం విఘేశ్వర ఆలయం ప్రాంతీయ సంయుక్త కమిషనర్ పరిధిలోనిది. అక్కడ ఆస్తులు లీజులకు ఇవ్వాలన్నా, అద్దెలు పెంచాలన్నా ఆ అధికారే ప్రతిపాదించాలి. అక్కడి వ్యవహారాలన్నీ సహాయ కమిషనరే నడిపించారు. ఈ ఆలయ పరిధిలోని ఓ దుకాణాన్ని 15 శాతం అద్దె పెంపుతో 11 ఏళ్లకు లీజుకిచ్చారు. మరో నాలుగు దుకాణాలకు 30 శాతం, మరో రెండు దుకాణాలకు 15 శాతం స్వల్ప పెంపుతో లీజులను 11 ఏళ్లకు పొడిగించేశారు. ఇవన్నీ స్థానిక ఈవో ఒక్కరోజులోనే మార్కెట్‌లో అద్దెల వివరాలు పరిశీలించకుండా రేట్లు నిర్ణయించేశారు. దీనివల్ల దేవాదాయ శాఖ భారీగా ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. వాస్తవానికి లీజులు పెంచాలంటే ముందుగా కమిషనర్ అనుమతి తీసుకుని బహిరంగ వేలం ద్వారా ప్రక్రియ చేపట్టాలి. అవేవీ లేకుండానే నామమాత్రంగా దస్త్రాలు నడిపి ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి ఆమోద ముద్ర వేయించుకున్నారు.

పాయకరావుపేట పాండురంగస్వామి దేవాలయానికి 14 దుకాణాలు ఉన్నాయి. ఈ ఆలయం డిప్యూటీ కమిషనర్ పరిధిలో ఉంది. ఇక్కడ దుకాణాలు లీజులు పొడిగించాలంటే ఆ అధికారి ప్రతిపాదించాలి. వారికి తెలియకుండానే ఈ ఆలయం దకాణాల లీజులను మూడేళ్లు పొడిగించేశారు. కనీసం పత్రికల్లో ప్రకటనలు లేకుండా, వేలం లేకుండా గోప్యంగానే కట్టబెట్టేశారు.

లంకెలపాలెం పరదేశమ్మ ఆలయానికి 10.83 ఎకరాల భూమి ఉంది. దీనిలో ఒక ఎకరాన్ని నెలకు రూ.20 వేల చొప్పున 11 ఏళ్లకు లీజుకిచ్చారు. దీన్ని లీజుదారుడు నెలకు రూ.2 లక్షలకు సబ్‌లీజుకు ఇచ్చి భారీగా ఆదాయం గడిస్తున్నాడు. సదరు లీజుదారుడిని సింహాచలం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగానూ నియమించారు. దేవాదాయ ఆస్తులను కలిగినవారిని పాలకమండలిలో తీసుకోకూడదన్న నిబంధన ఉన్నా పట్టించుకోలేదు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును అంగీకరించడం లేదు.!

## -మాజీ ఎంపీ హర్ష కుమార్.

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 01:**

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అంగీకరించడం లేదు అని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి లోబడకుండా ఇచ్చింది.ఆర్టికల్ 351 షెడ్యూల్ కులాలకు ఉద్దేశించబడినది.. వర్గీకరణ చేయడానికి పార్లమెంటుకు కూడా అధికారం లేదు.. రాష్ట్రపతికి, పార్లమెంటుకు లేని అధికారాలు సుప్రీంకోర్టుకు ఎక్కడివి..?.. ఈ తీర్పు మోడదీ, చంద్రబాబు కలిసి ఆడిన కుట్ర.. సుప్రీంకోర్టు ఈ తీర్పును ఫిబ్రవరిలోనే రిజర్వ్ చేసి పెట్టింది.. రామ్ జన్మభూమి, అయోధ్య, బాబ్రీ మసీదు తీర్పులలో జరిగిన కుట్రలో వర్గీకరణ విషయంలో కూడా జరిగింది అని హర్ష కుమార్ వెల్లడించారు.ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అయితే%ా% నేను కాంగ్రెస్ పార్టీలో ఉండను అని హర్ష కుమార్ తెలిపారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎలా తీర్మానం చేస్తారు.. మాదిగల ఉద్యోగాలను మాలలు దోచుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు.. భవిష్యత్ కార్యాచరణపై శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులతో రాజమండ్రిలో సభ ఏర్పాటు చేస్తాను అని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ పేర్కొన్నారు.